ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 03 సంచిక -43 పేజీలు - 05 వెల - 04/- మంగళవారం 3 ఫిబ్రవరి 2026

# హింసను ప్రేరేపించటానికి వైకాపా కుట్రలు

**అలజడి సృష్టించేందుకే ఆ పార్టీ నేతలు బూతులు**

**ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ.. మనకీ తేడా ఉండదు**

**లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపా అడ్డంగా దొరికిపోయింది**

**అందుకే ఫ్రస్టేషన్‌లో నానా యాగీ చేసే ప్రయత్నాలు**

**వైకాపా కుట్రలతో టిడిపి నేతలు జాగ్రత్తగా ఉండాల్సిందే**

**పార్టీ నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్**



అమరావతి, **ఫిబ్రవరి 2 ఆంధ్ర ప్రగతి**

రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైకాపా కుట్రలు పన్నుతోందని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. అధికారం కోల్పోయామనే అసహనంతోనే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోందని.. అలజడి సృష్టించేందుకే ఆ పార్టీ నేతలు బూతులు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో సీఎం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. హింస, విధ్వంసం, అవినీతి పునాదులపై వైకాపా పుట్టింది. ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ.. మనకీ తేడా ఉండదని చంద్రబాబు అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపా మిగతా 2లో...

# రాహుల్ చైనా వ్యాఖ్యలపై రచ్చ

**రాష్ట్రపతి ప్రసంగంపై చర్చలో లోక్‌సభలో తీవ్ర గందరగోళం**

**ఆర్మీ మాజీ చీఫ్ నరవణె పుస్తకంలోని అంశాలను ప్రస్తావించిన ప్రతిపక్ష నేత**

**రాజ్‌నాథ్, అమిత్‌షా తీవ్ర అభ్యంతరం**

న్యూఢిల్లీ, **ఫిబ్రవరి 2 ఆంధ్ర ప్రగతి**

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సోమవారం లోక్‌సభలో చర్చ సందర్భంగా తీవ్ర గందరగోళం చెలరేగింది. 2020లో భారత్‌-చైనా సంక్షోభానికి సంబంధించి భారత ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణె రాసిన పుస్తకంలోని అంశాలను ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రస్తావించడంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోం మంత్రి అమిత్‌షా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అధికార, విపక్షాల నడుమ వాగ్యుద్ధం, గందరగోళం నడుమ సభ మంగళవారానికి వాయిదాపడింది. మిగతా 2లో...



# బుల్లెట్ ట్రైన్ హబ్‌గా హైదరాబాద్

**బుల్లెట్ ట్రైన్ల కేటాయిపులపై మంత్రి అశ్వినీ వైష్ణవ్**



న్యూఢిల్లీ, **ఫిబ్రవరి 2 ఆంధ్ర ప్రగతి**

బుల్లెట్ ట్రైన్‌కు హైదరాబాద్ మహా నగరం హబ్‌గా మారుతుందని రైల్వే, ఐటీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన రైల్వే ప్రాజెక్టులతోపాటు నిధుల కేటాయింపులనువివరించారు. సోమవారం న్యూఢిల్లీలో మంత్రి అశ్వినీ వైష్ణవ్ విలేకర్లతో మాట్లాడుతూ.. తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులకు రూ.5,454 కోట్ల నిధులు కేటాయించామని తెలిపారు. మిగతా 2లో...

# సుంకాలు తగ్గాయ్

**భారత్‌పై టారిఫ్‌లను 18 శాతానికి తగ్గించిన ట్రంప్**

**ప్రధాని మోదీతో ఫోన్‌లో ట్రంప్ చర్చలు.. అనంతరం ట్రూత్ సోషల్‌లో పోస్టు**

న్యూయార్క్/న్యూఢిల్లీ, **ఫిబ్రవరి 2 ఆంధ్ర ప్రగతి**

భారత్‌తో అమెరికా వాణిజ్య ఒప్పందం కుదిరింది. భారత్‌పై ప్రతీకార సుంకాలను 25శాతం నుంచి 18శాతానికి తగ్గిస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం ప్రకటించారు. ఒప్పందం వెంటనే అమల్లోకి వస్తుందని ట్రూత్ సోషల్ వేదికగా ప్రకటించారు. బదులుగా రష్యా చమురు కొనుగోళ్లు ఆపేస్తామని, అమెరికా చమురు ఉత్పత్తులను భారీగా కొనుగోలుమిగతా 2లో...



# వైకాపా ట్రాప్‌లో పడకండి

**తిరుమల లడ్డూపై ఎందుకు మాట్లాడరు**

**పార్టీ శ్రేణులకు జనసేనాని హితవు**

మంగళగిరి **ఫిబ్రవరి 2 ఆంధ్ర ప్రగతి**

జనసేన పార్టీ జనరల్ బాడీ సమావేశం వేదికగా పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పార్టీ నేతలపై అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా తిరుమల లడ్డూ వ్యవహారం గురించి వైసీపీ చేస్తున్న విమర్శలమిగతా 2లో...








5లో.

# మహాశివరాత్రివేడుకలను సమన్వయంతో విజయవంతం చేయాలి

**ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్‌కు శ్రీకారం**

**-భక్తులకు సౌకర్యవంతమైన, సంతృప్తికరమైన దర్శనం కల్పించాలి**

**అధికారులను ఆదేశించిన మంత్రుల బృందం**

# కాంగ్రెస్ ప్రభుత్వానికి సుప్రీంలో ఎదురుదెబ్బ

**సోషల్ మీడియా పోస్టులపై అప్పీల్ తిరస్కరణ**



న్యూఢిల్లీ, **ఫిబ్రవరి 2 ఆంధ్ర ప్రగతి**

కాంగ్రెస్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ తగలింది. సామాజిక మాధ్యమాల పోస్టులపై రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలుగా కేసులు పెట్టడం ఏ మాత్రం చెల్లదంటూ గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పీల్‌ను అత్యున్నత ధర్మాసనం తిరస్కరించింది. మిగతా 2లో...

# నేరాలు చేసి విచారణలు వద్దంటారా?

**అడ్డంగా సంపాదించి..అధికార దుర్వినియోగం చేసి**

**వేలకోట్లు కూడాబెడితే ప్రశ్నించవద్దా**

**బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ సిఎం రేవంత్**

**రావినారాయణరెడ్డి లాంటి నేతలు అరుదని కితాబు**

హైదరాబాద్, **ఫిబ్రవరి 2 ఆంధ్ర ప్రగతి** తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబం అనుభవించి, అక్రమంగా సంపాదించిందని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. వందల ఎకరాల ఫామ్‌హౌస్‌లు, వేల కోట్ల వ్యాపారాలు మీకెలా వచ్చాయి..? బీఆర్ఎస్ నేతలు చేయాల్సిన తప్పులన్నీ చేశారు. నేరాలు చేస్తాం.. ప్రశ్నించవద్దని మీరెలా అంటారు? అక్రమ మార్గాలుమిగతా 2లో...



# జోగిరమేశ్, అంబటిలపై దాడి ఏ రకమైనా ప్రజాస్వామ్యం

**గుండాలకు అండగా పోలీసులు నిలబడం దారుణం**

**జోగి రమేశ్ ఇంటిని పరిశీలించిన సజ్జల**

విజయవాడ, **ఫిబ్రవరి 2 ఆంధ్ర ప్రగతి**

మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై దాడి ఘటనలో టీడీపీ గూండాలకు పోలీసులకు రక్షణగా నిలిచారని వైఎస్సార్‌సీపీ సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదుగంటలల పాటు పోలీసుల సమక్షంలో అరాచకం రాజ్యమేలిందని ధ్వజమెత్తారు. మిగతా 2లో...



# బుల్లెట్ ట్రైన్ హబ్‌గా హైదరాబాద్

**(మొదటి పేజీ తరువాయి)**

అలాగే మూడు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులు ఇచ్చామని చెప్పారు. అవి.. హైదరాబాద్ – బెంగళూరు (రెండున్నర గంటల ప్రయాణం..) , హైదరాబాద్ – చెన్నై (2:55 గంటల ప్రయాణం..), హైదరాబాద్ – పుణె (1:45 గంటల ప్రయాణం..) అంటూ సోదాహరణగా వివరించారు. కేంద్ర బ్జడెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం పార్లమెంట్‌కు సమర్పించారు. ఈ బడ్జెట్‌లో కేటాయింపును ఆయన వివరించారు. బుల్లెట్ ట్రైన్ కారిడార్‌లు అన్నీ ఎలివేటెడ్ కారిడార్‌గా నిర్మిస్తామన్నారు. అందుకు సంబంధించిన పనులను త్వరలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఇది సౌత్ ఇండియా డైమండ్ హై స్పీడ్ రైల్వే ప్రాజెక్ట్ అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కంటే అధికంగా తెలంగాణ రాష్ట్రానికి రైల్వే ప్రాజెక్టులకు నిధులు కేటాయించామని ఈ సందర్భంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. అయినా 2026–27 బడ్జెట్‌లో కేంద్రం మొండి చేయి చూపిందంటూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీలోని పలువురు అగ్రనేతలు ఆరోపిస్తున్నారు. అలాంటి వేళ రైల్వే శాఖ ద్వారా తెలంగాణకు జరిగిన బ్జడెట్ కేటాయింపులను ఆ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సోదాహరణగా వివరించారు.

## జోగిరమేశ్, అంబటిలపై దాడి
# ఏ రకమైనా ప్రజాస్వామ్యం

**(మొదటి పేజీ తరువాయి)**

ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీం పట్నంలోని మాజీ మంత్రి జోగి రమేష్ నివాసంపై టీడీపీ గూండాల దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దాడిపై పరామర్శించేందుకు జోగి రమేష్ ఇంటికి సజ్జలతో పాటు ఇతర వైఎస్సార్‌సీపీ నేతలు వెళ్లారు. దాడికి సంబంధిచిన వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడారు. 'రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు. గుంటూరు పోలీసుల సమక్షంలో అంబటి రాంబాబు ఇంటిపై దాడులు చేశారు. గుంటూరులో టీడీపీ గూండాలు ఏం చేశారో రాష్ట్రప్రజలు చూశారు. టీడీపీ గూండాలకు పోలీసులు రక్షణగా ఉన్నారు. అంబటిని కలిసేందుకు వెళ్లిన వైఎస్సార్‌సీపీ నేతలపై దాడులకు యత్నించారు. అంబటి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు వెళ్లిన పార్టీ నేతల్ని అడ్డుకున్నారు. మాజీ హోంమంత్రి ఫోన్ చేసినా పోలీసులు స్పందించలేదు. బాధితుడినే పోలీసులు అరెస్టు చేశాను. మా నేతలను ఎస్పీ కార్యాలయంలో ఎదుట గంట సేపు ఎదురు చూయించారు. ప్లాన్ ప్రకారం అంబటి రాంబాబు,జోగి రమేష్ కుటుంబ సభ్యులపై దాడి జరిగింది. టీడీపీ గూండాలను పోలీసులు కంట్రోల్ చేస్తున్నట్లు యాక్ట్ చేశారు. జోగి రమేష్ కుటుంబానికి ఏదైనా జరిగితే ఎవరు బాధ్యులని సజ్జల ప్రశ్నించారు. బటి,జోగి రమేష్ ఇళ్లపై దాడులు చేసిన గూండాలపై కేసులు పెట్టలేదు. దాడి ఘటనపై పోలీసులు విచారణ చేపట్టలేదు. కూటమి నేతల అరాచకాల్ని ఎదుర్కొంటాం. కూటమి అరాచకాల్ని జాతీయ స్థాయికి తీసుకెళ్తాం. చంద్రబాబు వైఎస్సార్‌సీపీ శ్రేణులు,నేతల్ని బెదిరింపులు, దాడులు చేసి బెదిరించాలని అనుకోవద్దు. అలా అనుకుంటే భ్రమే అవుతుంది'అని వ్యాఖ్యానించారు.

## నేరాలు చేసి విచారణలు వద్దంటారా?

**(మొదటి పేజీ తరువాయి)**

ఎంచుకున్నప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా విచారణ తప్పదని సీఎం స్పష్టం చేశారు. రావినారాయణ రెడ్డి స్మారక కార్యక్రమంలో సిఎం మాట్లాడారు. రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో తాము పనిచేస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అమరవీరుల స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రావి నారాయణరెడ్డి పురస్కారాన్ని జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి సీఎం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. నిజాం పాలకులకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి పోరాటం చేశారు. నాడు ప్రజల కష్టాలు, రాచరిక పోకడలు, అరాచక చర్యలపై పోరాడారు. 500 ఎకరాల భూమిని పేదలకు పంచి ఆదర్శంగా నిలిచారు. స్వేచ్ఛను హరించి, హక్కులకు భంగం కలిగిస్తే తిరుగుబాటు వస్తుంది. ప్రజల తిరుగుబాటు సాయుధ పోరాటంగా మారుతుందని ఆయన చాటి చెప్పారు. 60 ఏళ్లు వచ్చేసరికి రాజకీయ పదవీ విరమణ చేసిన గొప్ప నాయకుడు రావి నారాయణరెడ్డి. ప్రజల నుంచి తిరస్కారం పొందినా.. నేటి నేతలకు పదవీ వ్యామోహం పోవడం లేదు. రావి నారాయణ రెడ్డి నేషనల్ అవార్డు పొందడం ఎంతో గొప్పదిగా భావిస్తానని అవార్డు గ్రహీత జస్టిస్ సుదర్శన్ రెడ్డి అన్నారు. రావి నారాయణ రెడ్డి నిత్య చైతన్య స్ఫూర్తి అని కొనియాడారు. సొంత ఆస్తులను ప్రజలకు పంచిన మహానుభావుడని ప్రశంసించారు.

## రెండు తెలుగు రాష్ట్రాల్లో పులుల కలకలం..
# భయం గుప్పిట్లో జనం



పులి సంచారం నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ మేరకు రాజమండ్రి రూరల్, కోరుకుంట్ల, సీతానగరం మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవులు ప్రకటించింది. పిల్లల్ని బయటకు వెళ్లినీయకుండా జాగ్రత్త తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించింది. ఇక నెల్లూరు జిల్లా దత్తలూరు మండలం నందిపాడులోనూ పెద్దపులి కలకలం సృష్టిస్తోంది. రేమానుకుంట వద్ద స్థానికులకు పెద్దపులి కనిపించింది. దీంతో ఉదయగిరి పరిసర ప్రాంతాలవారు భయాందోళనలో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు.

**యాదాద్రి జిల్లాలోనూ ఇదే సీన్..**యాదాద్రి భువనగిరి జిల్లాలో పెద్దపులి సంచారం.. జనాలతో పాటు ఫారెస్ట్ అధికారుల కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. 15 రోజులుగా ఫారెస్ట్ అధికారులు పెద్దపులిని పట్టుకోవటానికి ఎంతగానో ప్రయత్నిస్తున్నారు. అయినప్పటికీ లాభం లేకుండా పోయింది. మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ అభయారణ్యం నుంచి ఆ పెద్దపులి వచ్చినట్లు ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు. ఈ పెద్దపులి యాదాద్రి భువనగిరితో పాటు సిద్ధిపేట జిల్లా సరిహద్దులోనూ సంచరిస్తోంది. ఇక హైదరాబాద్ శివారు ప్రాంతంలోనూ ఓ పెద్దపులి తిరుగుతున్నట్లు సమాచారం.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి సుప్రీంలో ఎదురుదెబ్బ

**(మొదటి పేజీ తరువాయి)**

సోషల్ మీడియా పోస్టులపై అక్రమ కేసులు పెట్టడం ఏమాత్రం చెల్లదని గత ఏడాది సెప్టెంబర్‌లో హైకోర్టు సంచలన తీర్పును ఇచ్చింది. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులతో పాటు చట్టాల స్ఫూర్తితోనే పోలీసులు పని చేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పు అప్రజాస్వామిక పద్ధతులతో సోషల్ మీడియా యాక్టివిస్టులను అణచివేయాలని చూస్తున్న ప్రభుత్వానికి ఒక హెచ్చరికగా మారింది. ఒక ట్వీట్ చేసినందుకు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసినందుకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా పోస్టులు చేసినందుకు కేసులు పెడతామంటే చెల్లదని, కేసులు పెట్టే ప్రతి వ్యక్తి ఏ విధంగా తనకు వ్యక్తిగతంగా నష్టం జరిగిందో చెప్పాల్సిన అవసరం బాధ్యత ఉంటుందని అప్పుడే ఎఫ్ఐఆర్లు నమోదు చేయాలని కఠినమైన ఆదేశాలను మార్గదర్శకాలను జారీ చేసింది. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా చేసిన పోస్టుల వలన మనోభావాలు దెబ్బతిన్నాయి, సామాజిక సమతుల్యత దెబ్బతింటుంది అంటూ అసత్యపు పునాదుల పైన ఆక్రమ కేసులు ఇప్పటిదాకా పెట్టిన ప్రభుత్వానికి ఈ తీర్పు ఒక గట్టి ఎదురు దెబ్బ అని చెప్పవచ్చు. హైకోర్టు తన తీర్పులో ఇచ్చిన మార్గదర్శకాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసే ముందు ఫిర్యాదుదారుడు స్వయంగా బాధితుడా కాదా అనేది నిర్ధారించుకోవాలి, మూడవ పక్షం చేసే ఫిర్యాదులు పరువు నష్టం కేసులలో చెల్లవు. ప్రాథమిక విచారణ లేకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయకూడదు. అంతేకాకుండా, కేవలం రాజకీయ విమర్శలు లేదా కఠినమైన వ్యాఖ్యలను నేరంగా పరిగణించకూడదు. హింసను ప్రేరేపిస్తేనే అలాంటి కేసులు నమోదు చేయాలి. పరువు నష్టం అనేది నాన్–కాగ్నిజబుల్ నేరం కాబట్టి, నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా, ఫిర్యాదుదారుడు మెజిస్ట్రేట్‌ను సంప్రదించాలని హైకోర్టు సూచించింది. చివరగా, పోలీసులు అరెస్టు చేసేటప్పుడు ఆర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని, రాజకీయ ప్రేరేపితమైన లేదా నిరాధారమైన ఫిర్యాదులను తిరస్కరించాలని ఆదేశించింది. బీఆర్ఎస్ పార్టీ ట్వీట్లను రీట్వీట్ చేసినందుకు గానూ సోషల్ మీడియా వారియర్ శశిధర్ గౌడ్, అలియాస్ నల్ల బాలుపై పోలీసులు అక్రమంగా నమోదు చేసిన మూడు కేసులను హైకోర్టు కొట్టివేసింది.

# వైకాపా ట్రాప్‌లో పడకండి

**(మొదటి పేజీ తరువాయి)**

ధాటిని తిప్పికొట్టడంలో నేతలు విఫలమవుతున్నారని ఆయన అన్నారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కీలక సమావేశంలో పవన్ కళ్యాణ్.. పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, పీఏసీ సభ్యుల తీరుపై ఘాటుగా స్పందించారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ఇంత జరుగుతున్నా ఒక్కరూ ఎందుకు మాట్లాడటం లేదన్నారు. అన్నింటికీ నేనే సమాధానం చెప్పాలా అన్నారు. అలాంటప్పుడు మీరు ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా ఎందుకు ఉన్నట్టు అని పవన్ ప్రశ్నించారు.


వైసీపీ నేతలు వ్యక్తిగత దూషణలకు దిగుతారని, అప్రమత్తంగా ఉండి వారి కుతంత్రాలను తిప్పికొట్టాలని సూచించారు. నేతల వ్యక్తిగత వ్యవహారాల వల్ల పార్టీకి నష్టం కలగకూడదని, సిద్ధాంత పరంగా, సబ్జెక్ట్ పరంగా మాత్రమే మాట్లాడాలని స్పష్టం చేశారు. సమావేశం అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ పార్టీ భవిష్యత్ కార్యాచరణను వివరించారు. తిరుమల లడ్డూ అపవిత్రత, కేంద్ర బ్జడెట్ అంశాలపై సుదీర్ఘంగా చర్చించి తీర్మానాలు చేశామని వెల్లడించారు. జగన్ హయాంలో శ్రీవారి సొమ్ము రూ. 233 కోట్లు కొల్లగొట్టారని ఆరోపించారు. మార్చి 14 నపార్టీ ఆవిర్భావ దినోత్సవం లోపు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. 32 మందితో క్రమశిక్షణ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు, అలాగే పొలిటికల్ అ÷ర్స్ కమిటీని పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. పార్టీ నేత, ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ వివాదంపై చర్చించామని, కమిటీ రిపోర్ట్ ఆధారంగా కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

# రాహుల్ చైనా వ్యాఖ్యలపై రచ్చ

**(మొదటి పేజీ తరువాయి)**

రాష్ట్రపతి ప్రసంగంపై చర్చలో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ దేశభక్తిని ప్రశ్నిస్తూ తీవ్రంగా విమర్శించారు. తర్వాత మాట్లాడిన రాహుల్... తొలుత ఆయన విమర్శలకు స్పందిస్తానంటూ భారత్–చైనా సంక్షోభంపై జనరల్ నరవణె తన పుస్తకంలో పేర్కొన్న స్మృతులను ప్రస్తావించేందుకు ప్రయత్నించారు. మంత్రి రాజ్‌నాథ్ అభ్యంతరం తెలిపారు. ఆ పుస్తకం ప్రచురితమైందో లేదో రాహుల్ స్పష్టత ఇవ్వాలన్నారు. అయితే చైనా ట్యాంకులు అన్న పదాన్ని విపక్ష నేత పదే పదే లేవనెత్తాలని చూడడంతో సభలోని ప్రతి బీజేపీ నేతా తీవ్రస్థాయిలో నిరసన తెలిపారు. ఆ పుస్తకం అధికారికం కాదని.. ఇంతవరకు ప్రచురణకే నోచుకోలేదని.. దానిలోని అంశాలను సభలో ఎలా ప్రస్తావిస్తారని రాజ్‌నాథ్ నిలదీశారు. సైనిక దళాల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు రాహుల్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఆ సమయంలో సభలో ప్రధాని మోదీ కూడా ఉన్నారు. ప్రచురితం కాని పుస్తకంలోని అంశాలను ఆయన ఎలా ప్రస్తావిస్తారని అమిత్‌షా నిలదీశారు. తన మాటలకు వారు భయపడకపోతే ఎందుకు మాట్లాడనివ్వడం లేదని రాహుల్ ప్రశ్నించారు. తాను చదివేది నూరు శాతం అధికారికమన్నారు. సభ కార్యకలాపాలతో సంబంధం లేని పుస్తకం లేదా దినపత్రిక క్లిప్పింగ్‌లలోని అంశాలను ప్రస్తావించడానికి వీల్లేదని స్పీకర్ ఓం బిర్లా రూ లింగ్ ఇచ్చారు. అయితే తాను చదువుతున్నది అధికారికమైనదేనని, దాని నుంచి కోట్ చేస్తానని రాహు ల్ స్పష్టంచేశారు. ఆ పుస్తకాన్ని ప్రచురించలేదని.. అందుచేత దానిని ప్రస్తావించడానికి వీల్లేదని రాజ్‌నాథ్ పునరుద్ఘాటించారు.

జనరల్ నరవణె రాసిన పుస్తకాన్ని ప్రచురించడానికి ప్రభుత్వం అనుమతించడం లేదని రాహుల్ ఆరోపించారు. తన వైఖరిని తెలియజేసేందుకు వేరే మ్యాగజైన్



వ్యాసంలోని అంశాలను ప్రస్తావిస్తున్నానని చెప్పారు. దీనిని కూడా స్పీకర్ అనుమతించలేదు. రాజ్‌నాథ్ మాట్లాడుతూ.. రాహుల్ ఆరోపిస్తున్నట్లు ప్రభుత్వం గనుక ఆ పుస్తకం ప్రచురణను అంగీకరించనట్లయితే జనరల్ నరవణె కోర్టుకు ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. సభను ఆయన తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. సభాపతి రూలింగ్ ఇచ్చిన తర్వాత కూడా విపక్ష నేత దానిని ఉల్లంఘిస్తున్నారని మంత్రి రిజిజు ఆక్షేపించారు. ఆర్మీ మాజీ చీఫ్ పుస్తకంలోని అంశాలను ప్రస్తావించొద్దని ఓం బిర్లా పలు సార్లు హెచ్చరించినా రాహుల్ వినిపించుకోలేదు. రాష్ట్రపతి ప్రసంగంపై మాట్లాడడం ఆయనకు ఇష్టం లేకపోతే తదుపరి వక్తగా ఉన్న ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్‌కు అవకాశమిస్తానని సభాపతి స్పష్టంచేశారు. అఖిలేశ్, టీఎంసీ నేత కల్యాణ్ బెనర్జీ తదితరులు రాహుల్‌కు మద్దతిచ్చారు. అటు విపక్షం, ఇటు అధికార పక్ష సభ్యులు పరస్పరం నినాదాలకు దిగడంతో స్పీకర్ తొలుత మధ్యాహ్నం 3 గంటల వరకు ఒకసారి.. 4గంటల వరకు రెండోసారి సభను వాయిదావేశారు. తిరిగి ప్రారంభమైన తర్వాత కూడా పరిస్థితిలో మార్పు లేదు. చివరకు సభ మంగళవారానికి వాయిదాపడింది.

**స్పీకర్ ముందస్తు అనుమతితోనే..:**

పుస్తకాలు, మ్యాగజైన్లు, పత్రికల్లోని అంశాలను ప్రస్తావించడంపై పార్లమెంటు నిబంధనల్లో నిషేధం లేదని పార్లమెంటరీ నిపుణులు స్పష్టం చేశారు. అయితే ప్రచురితమైన వాటిలోని అంశాలను స్పీక ర్ అనుమతితో ప్రస్తావించవచ్చని.. అయితే ఆయనకు ముందస్తు నోటీసు ఇవ్వాల్సి ఉంటుందని రాజ్యసభ మాజీ సెక్రటరీ జనరల్ వీకే అగ్నిహోత్రి తెలిపారు. 'లోక్‌సభలోని 349(1) నిబంధన ఏం చెబుతోందంటే.. సభ సమావేశమైనప్పుడు.. సభ కార్యకలాపాలతో సంబంధం ఉంటే తప్ప ఏ పుస్తకం, దినపత్రిక, లేఖను కూడా చదవరాదు. స్పీకర్ అనుమతించినా.. తాను చదివే సమాచారం ధ్రువీకరణ గు రించి ఆ సభ్యుడిని ప్రశ్నించవచ్చు. ప్రచురించని పుస్తకంలోని అంశాలను ప్రస్తావించాలని రాహుల్ ప్రయత్నించారు' అని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

**నన్ను మాట్లాడనివ్వడం లేదు: రాహుల్**

జనరల్ నరవణె పుస్తకంలోని అంశాలను సభలో తనను లేవనెత్తనివ్వడం లేదని, తనను మాట్లాడనివ్వడంలేదని రాహుల్ ఆరోపించారు. చైనాతో సంక్షోభానికి సంబంధించి ప్రధాని మోదీని, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌ను జనరల్ అందులో తప్పుబట్టారని పార్లమెంటు ప్రాంగణంలో విలేకరులకు తెలిపారు. ఆయన అభిప్రాయాలు ఓ వ్యాసంలో వచ్చాయని.. వాటినే తాను ప్రస్తావించానని చెప్పారు. అది బయటకు వస్తే వారిద్దరి బండారం బయటపడుతుందని.. అందుకే తాను ప్రస్తావించిన వాక్యాలు అధికార పక్షాన్ని భయపెడుతున్నాయన్నారు. జనరల్ నరవణె రాసిన పుస్తకం ప్రచురణకు నోచుకోకుండా మగ్గిపోతోందన్నారు. రాహుల్‌ను ఆయన సోదరి, ఎంపీ ప్రియాంకాగాంధీ వాద్రా గట్టిగా సమర్థించారు. ఆయన మన సైన్యం ప్రతిష్ఠను దెబ్బతీయడం లేదని.. ఆర్మీ చీఫ్ పుస్తకం నుంచే ప్రస్తావిస్తున్నారని.. తాము దాచదలచుకున్న అంశాలు బయటకు వచ్చినప్పుడల్లా బీజేపీ నేతలు ఇలాగే చేస్తుంటారని ధ్వజమెత్తారు.

# హింసను ప్రేరేపించటానికి వైకాపా కుట్రలు

**(మొదటి పేజీ తరువాయి)**

ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ.. మనకీ తేడా ఉండదని చంద్రబాబు అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపా అడ్డంగా దొరికిపోయింది. రాష్ట్ర ప్రజలంతా ఆ పార్టీని ఛీదరించుకుంటున్నారు. చేసిన పాపాలను దారిమళ్లించాలనేది వైకాపా కుట్ర. పెట్టుబడులు సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నదే మన ప్రధాన అజెండా. అది వైకాపా నేతలకు నచ్చడం లేదు. అందుకే అడ్డుకునేందుకు కుట్రలకు పాల్పడుతున్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతాం. తెదేపా కార్యకర్తలు సంయమనం పాటించేలా మంత్రులు, నేతలు బాధ్యత తీసుకోవాలి. కార్యకర్తలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వైకాపా ట్రాప్‌లో పడొద్దు. అలా జరగకుండా పార్టీ నేతలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇకపోతే రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న తాజా పరిణామాలు, శాంతిభద్రతల అంశం, పాలనలో మార్పులు వంటి విషయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన తాజా ట్వీట్ చర్చకు దారితీసింది. వైసీపీపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్ర పునర్నిర్మాణాన్ని జీర్ణించుకోలేక వైసీపీలో ఫ్రస్టేషన్ పెరిగిందని చంద్రబాబు విమర్శించారు. ÷రాజకీయాలను నేరమయం చేయడమే వైసీపీ సిద్ధాంతమని, వారి పాలనలో చట్టవిరుద్ధ పాలనకు అనేక ఉదాహరణలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. జగన్ హయాంలో చట్టాన్ని పక్కనపెట్టి, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో జరిగిన అనేక అక్రమాలు, చట్టవిరుద్ధ చర్యలే దీనికి నిదర్శనమని ప్రస్తావించారు. ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ జగన్ పాలన కొనసాగిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సీఎం చంద్రబాబు తన ట్వీట్‌లో రూల్ ఆఫ్ లా గురించి ప్రధానంగా ప్రస్తావించారు. 2024 తర్వాతే రాష్ట్రంలో నిజమైన చట్టపాలన అమలవుతోందని స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో చట్టం పేరుకే ఉండేదని అధికారమే అన్నింటికీ ఆధారంగా మారిందని విమర్శించారు. ప్రజలకు న్యాయం అందాలంటే రాజ్యాంగమే సుప్రీమ్‌గా ఉండాలని, అదే తమ ప్రభుత్వ విధానమని చంద్రబాబు స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే అధికారం ఎవరికీ లేదని, అది ఏ పార్టీకి చెందిన వారైనా సరే చర్యలు తప్పవని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో శాంతిభద్రతలు మెరుగుపడ్డాయని చంద్రబాబు అభివర్ణించారు. గతంలో క్షీణించిన శాంతిభద్రతల పరిస్థితిని పునరుద్ధరించామన్నారు. ప్రజల భద్రత, ప్రశాంత వాతావరణం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని ఉద్ఘాటించారు. శాంతిభద్రతలను ఉల్లంఘించే ప్రయత్నాలు జరిగితే కఠిన చర్యలు

తీసుకుంటామని కూడా ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో జరుగుతున్న పునర్నిర్మాణ పక్రియను చూసి వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారని సీఎం విమర్శించారు. వారు విధ్వంసం చేసిన వ్యవస్థలను మళ్లీ నిర్మిస్తున్న తీరును చూసి అసహనంతో దూషణలకు దిగుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు సేవ చేయడం, వారికి సాధికారిత కల్పించడమే తమ ప్రభుత్వ సిద్ధాంతమని స్పష్టం చేశారు. ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ప్రభుత్వంపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. ప్రజలకు సేవ చేయటం, వారికి సాధికారిత కల్పించటమే తమ ప్రభుత్వ సిద్ధాంతమని తెలిపారు. పాలనలో పారదర్శకత, చట్టబద్ధత, బాధ్యతాయుత పాలన తమ లక్ష్యాలని స్పష్టం చేశారు. వైసీపీ నిజ స్వరూపం ఒక్కొక్కటిగా బయటపడుతుండటంతోనే ఆ పార్టీ నాయకులు అసహనంతో వ్యవహరిస్తున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సుంకాలు తగ్గాయ్

**(మొదటి పేజీ తరువాయి)**

చేస్తామని ప్రధాని మోదీ చెప్పారని వెల్లడించారు. అమెరికా ఉత్పత్తులపై భారత్ వసూలు చేస్తున్న టారిఫ్‌లను దశలవారీగా సున్నాకు తగ్గిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. రష్యా చమురు కొనుగోలు చేస్తోందంటూ భారత్‌పై వేసిన అదనపు 25శాతం సుంకాల అంశాన్ని ట్రంప్ ప్రస్తావించలేదు. కానీ భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ సోమవారం రాత్రి జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. భారత్‌పై సుంకాలను 50శాతం నుంచి 18శాతానికి తగ్గించినట్టుగా వెల్లడించారు. మరోవైపు సుంకాల తగ్గింపుపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. 18శాతానికి సుంకాలను తగ్గించడంపై ట్రంప్‌కు 140 కోట్ల మంది భారతీయుల తరఫున కృతజ్ఞతలు చెబుతున్నట్టు ప్రకటించారు. అయితే రష్యా చమురు కొనుగోళ్ల నిలిపివేత తదితర అంశాలు వేటినీ మోదీ ప్రస్తావించలేదు. అమెరికా ఉత్పత్తుల దిగుమతులపై భారత్ భారీగా సుంకాలు విధిస్తోందంటూ గతేడాది జూలైలో 25శాతం ప్రతీకార సుంకాలు విధించిన ట్రంప్.. తర్వాత రష్యా నుంచి వద్దన్న చమురు కొంటోందంటూ ఆగస్టులో సుంకాలను 50శాతానికి పెంచిన విషయం తెలిసిందే.

సోమవారం ప్రధాని మోదీకి ట్రంప్ ఫోన్ చేసి మాట్లాడారు. భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ 'ఎక్స్'లో తొలుత ఈ విషయాన్ని వెల్లడించారు. తర్వాత ట్రంప్ ట్రూత్ సోషల్‌లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. "నా గొప్ప స్నేహితుల్లో ఒకరు, శక్తివంతమైన నేత ప్రధాని మోదీతో మాట్లాడాను. వాణిజ్యం, రష్యా–ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకడం సహా చాలా అంశాలపై చర్చించాం. రష్యా చమురు కొనుగోళ్లు నిలిపివేసేందుకు.. అమెరికా నుంచి, ముఖ్యంగా వెనెజువెలా నుంచి భారీగా చమురు కొనుగోలు చేసేందుకు మోదీ అంగీకరించారు. ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ఆపేందుకు ఇది తోడ్పడుతుంది. మిత్రుడు మోదీ విజ్ఞప్తి మేరకు, ఆయనపై గౌరవంతో.. యూఎస్‌ఏ–భారత్ వాణిజ్య ఒప్పందానికి అంగీకరించాం. ఇది వెంటనే అమల్లోకి వస్తుంది. భారత్‌పై అమెరికా ప్రతీకార సుంకాలను 25శాతం నుంచి 18శాతానికి తగ్గిస్తున్నాం. బదులుగా అమెరికా ఉత్పత్తులపై భారత్ సుంకాలను క్రమంగా సున్నాకు తగ్గిస్తుంది. వాణిజ్య అడ్డంకులను తొలగిస్తుంది. రూ.45.5 లక్షల కోట్ల (500 బిలియన్ డాలర్ల) విలువైన అమెరికా చమురు, బొగ్గు, సాంకేతిక, వ్యవసాయ, ఇతర ఉత్పత్తులను భారత్ కొనుగోలు చేస్తుంది. దీనికి అదనంగా వీలైనంత ఎక్కువగా అమెరికా ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి కట్టుబడి ఉంటామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. భారత్‌తో మా బంధం మరింత బలోపేతం అవుతుంది. ప్రధాని మోదీ, నేను ఇద్దరం గొప్ప పనులు పూర్తి చేశాం" అని ట్రంప్ పేర్కొన్నారు. కాగా, భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మూడు రోజుల పర్యటన కోసం సోమవారం వాషింగ్టన్‌కు చేరుకున్నారు. అరుదైన ఖనిజాల సరఫరాకు సంబంధించిన సమావేశంలో పాల్గొననున్నారు.

భారతీయ సైనిక అమరులకు గుర్తుగా ఢిల్లీలో ఠీవిగా నిలబడిన 'ఇండియా గేట్'పై ట్రంప్ కన్ను పడింది. అలాంటిది తమకూ కావాలని అనిపించింది. ట్రంప్ స్వయంగా దీనిపై ట్రూత్ సోషల్‌లో ఇండియా గేట్ ఫొటోతో పోస్టు పెట్టారు. "ఇది భారత్ విజయ ద్వారం. మేం కట్టబోయేది ఇలాంటి వాటన్నింటికన్నా గొప్పగా ఉంటుంది" అని పేర్కొన్నారు. తర్వాత ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రపంచంలో చాలా నగరాలకు విజయ ద్వారాలు ఉన్నాయని.. గొప్ప దేశమైన అమెరికాలోని వాషింగ్టన్‌లో మాత్రం లేదని పేర్కొన్నారు. పారిస్‌లోని 'ఆర్క్ డె ట్రయంఫ్' తరహాలో ప్రపంచంలోనే గొప్పగా, అందంగా వాషింగ్టన్‌లో విజయ ద్వారాన్ని నిర్మిస్తామని చెప్పారు.

భారత్‌తో వాణిజ్య ఒప్పందం కుదిరినట్టు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మొదట ప్రకటించడాన్ని ప్రస్తావిస్తూ.. ప్రధాని మోదీపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ సెటైర్లు వేశారు. "ఆపరేషన్ సిందూర్ ఆగినప్పుడు, రష్యా చమురు కొనుగోళ్లకు సంబంధించి.. ఇప్పుడు వాణిజ్య ఒప్పందాన్ని అమెరికా నుంచి ట్రంపే మొదట ప్రకటించారు. ట్రంప్‌తో మోదీ మాట్లాడిన విషయాన్ని కూడా అమెరికా రాయబారి ప్రకటించారు. మోదీ ప్రభుత్వ నిర్ణయాలను మన ప్రభుత్వం నుంచి కాకుండా.. అమెరికా అధ్యక్షుడి నుంచి భారత ప్రజలు తెలుసుకుంటున్నారు. మోదీ పూర్తిగా ట్రంప్‌కు లొంగిపోయారు. మోదీ ఆత్మ నిర్భరత కాదు.. ట్రంప్ నిర్భరత" అని విమర్శించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 3 ఫిబ్రవరి 2026

# జాతీయస్థాయి దివ్యాంగ క్రీడా పోటీలకు ఎంపికైన నంద్యాల జిల్లా క్రీడాకారులు.

**నెల్లూరులో రాష్ట్ర స్థాయి పారా స్పోర్ట్స్ లో విజేతలుగా నిలిచిన శ్రీనివాసులు,గౌతమ్,ఇమ్రాన్.**

**సత్కరించిన నంద్యాల లయన్స్ క్లబ్,నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 02:** నెల్లూరులో ఏ.సీ. సుబ్బారెడ్డి స్టేడియంలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి పారా స్పోర్ట్స్ ( దివ్యాంగ క్రీడలు) అథ్లెటిక్ పోటీలలో నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ తరపున పాల్గొన్న చిందుకూరు గ్రామానికి చెందిన శ్రీనివాసులు డిస్కస్ త్రో, జావలిన్ రెండింటిలో బంగారు పతకం సాధించగా, రుద్రవరం కు చెందిన గౌతమ్ షాట్ పుట్ లో స్వర్ణ పతకం,జావలిన్ లో రజత పతకం అందుకోగా,ఆత్మకూరు కు చెందిన ఇమ్రాన్ లాంగ్ జంప్ లో కాంస్య పతకం సాధించాడు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన అభినందన కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్, నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ సంఘం తరపున ముగ్గురు దివ్యాంగ క్రీడాకారులను శాలువా, జ్ఞాపికలతో సత్కరించి అభినందించారు.

ఈ సందర్భంగా నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ.. నంద్యాల జిల్లా దివ్యాంగ క్రీడాకారులు రాష్ట్రస్థాయి దివ్యాంగ అథ్లెటిక్స్ పోటీలలో విజేతలుగా నిలిచి ఫిబ్రవరి నెలలో భువనేశ్వర్ లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున పాల్గొనడానికి ఎంపిక కావడం ప్రశంసనీయమన్నారు. వీరు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడానికి నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ తరపున ఆర్థిక సహకారం అందించడం జరిగిందని దానిని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభతో విజేతలుగా నిలవడం హర్షనీయమని అన్నారు. జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనడానికి కూడా సహకారం అందజేస్తామని ప్రకటించారు. జాతీయ స్థాయి పోటీలలో కూడా విజయం సాధించి రాష్ట్రానికి, నంద్యాల జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.దివ్యాంగులు క్రీడలలో పాల్గొనాలని ఆసక్తి ఉన్నవారు ముందుకు వస్తే వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందజేసి ప్రోత్సహిస్తామని అన్నారు. విజేతలుగా నిలిచిన దివ్యాంగ క్రీడాకారులు మాట్లాడుతూ నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ తమకు అందిస్తున్న ప్రోత్సాహానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ అభినందన కార్యక్రమంలో డాక్టర్ రవికృష్ణ, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.పి.వి.రమణయ్య, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ నిజాముద్దీన్,కోశాధికారి అమిదేల జనార్ధన్, సభ్యులు మేడా చంద్రశేఖర్, రామయ్య, కార్యాలయ కార్యదర్శి ఆలా మధు పాల్గొన్నారు.

# శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరునికి ఆదివారం పౌర్ణమి రోజున విశేష పూజలు..

**-స్వామివారికి 108 లీటర్ల తో పాలాభిషేకము. -ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**








**ఆంధ్ర ప్రగతి పాణ్యం. ఎస్.కొత్తూరు. ఫిబ్రవరి 01:** పాణ్యం మండలంలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఆదివారం మాఘమాసము పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ, కంపమల్ల సురేష్ శర్మ ఆధ్వర్యంలో బ్రహ్మ ముహూర్తంలో ప్రాతఃకాల పూజలు, గంధం అభిషేక పూజలు, రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారి గుడిలో అఖండ దీపారాధన కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం మధ్యాహ్నకాల మహా నివేదన సమయంలో స్వామివారికి సర్ప సూక్తంతో సుగంధ ద్రవ్యాలతో మరియు స్వామివారికి 108 లీటర్ల తో పాలాభిషేకము, పంచామృత అభిషేకం, మహా రుద్రాభిషేకం, మహా



నైవేద్యం, మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో యం.రామక్రిష్ణ, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, పోలీస్ సిబ్బంది రఫీ తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తాదులందరికి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రతి ఆదివారం మరియు మంగళవారాల లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తుంటారు.

# మహా శివరాత్రికి పాణికేశ్వర స్వామి దేవాలయంను అభివృద్ధి చేయాలి.

**ఆంధ్ర ప్రగతి పాణ్యం ఫిబ్రవరి 02:** నంద్యాలజిల్లా పాణ్యంమండలం కు పూర్వం రాజులూ పరిపాలన పోయి ఇప్పటికి100ల సంవత్సరాలనుండి ఉన్న పానీకేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి చేయాలని ఎన్ ఎస్ యు ఐ ఏఐఎఫ్బి బత్తిని ప్రతాప్ వనము వెంకటాద్రి ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. పాణ్యం మండలంలో పాణ్యం గ్రామం లొ ప్రముఖ దేవాలమైనటువంటి పాణికేశ్వర స్వామి దేవాలయం కు 59.24 ఎకరాల వ్యవసాయం భూమి ఉన్నది అది కౌలు కు ఇచ్చారు అందులో అర్చకులకు 9.13 సెంట్లు స్థలాన్ని దేవాలయం కు చెందినది. స్వతంత్రం వచ్చి 77 సంవత్సరాలు అవుతున్న ప్రభుత్వాలుమారిపోతున్నాయి తప్ప పాణికేశ్వర స్వామి దేవాలయం ఎలాంటి అభివృద్ధి చెందలేదు. ఈ విషయంపై గత కొన్ని సంవత్సరాల నుండి అధికారులకు తెలియజేస్తున్న ఏ అధికారి స్పందించడం లేదు.వచ్చినా ప్రతి అధికారి తూతూమంత్రంగా విచారణ జరిపి ఇష్టానుసారంగా లెక్కలు ఖర్చు చేసి చేతులు దులుపుకొని పోతున్నారు. మహాశివరాత్రి పర్వదినాన పాణ్యం మండలంలో అత్యధిక ప్రధానమై నటువంటి దేవాలయం కనుక మండలంలో చుట్టూ 20 గ్రామాలు ఉన్నవి దాదాపుగా లక్ష మంది జనాభా వచ్చే మహాశివరాత్రి శివాలయం లొ దేవత లు అయినా శివపర్వాతులని దర్శించుకొని అవకాశం ఉన్నది అయినా ఇప్పటి వరకు




దేవాలయం కు వెళ్లాలంటే సరైన రహదారిలేదు ఉన్న రోడ్డుకి ఇరువైపులా ముళ్ళకంప పొదలతో మూసుకొని పోయి ఉన్నది ప్రజలు ఎన్నో అవస్థలతో ఇబ్బందులు పడుతూ దేవాలయానికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. ప్రజలకు త్రాగుటకు నీరు. దూర ప్రాంతాల నుండి వచ్చేటువంటి వారికి రాత్రి ఇక్కడే బస చేస్తే మహిళలకి వస్త్రములు మార్చుకొనుటకు, అలాగే ప్రజలకు త్రాగునీరు మరుగుదొడ్లు, దేవాలయంలో అన్నప్రసాదాలు ఇలాంటివిఇప్పటి వరకులేవు, మహిళలకు మూత్రశయం వస్తే కంప ముళ్ళపదల మధ్యకి వెళ్ళవలసిన పరిస్థితి వస్తున్నది. ముఖ్యం గా మహాశివరాత్రి రోజు ప్రత్యేకంగా పానీకేశ్వర స్వామి దేవాలయం, శివ పార్వతి దేవతలా గురించి రాత్రి జాగరణ (నాటకములు )జరుపాలి.

1.దేవాలయం కు పురాతనమైన గోపురానికి శక్తి వంతమైన కలశాలు ఉన్నవి అవి మహాశివరాత్రి కి గోపురము పైన దర్శించవలసిందిగా ప్రజలకు మంచి జరుగుతుంది అని కోరుతున్నారు. అధికారులను కోరుతున్నాము.

2. దేవాలయం కు వచ్చే భక్తులు కుఇబ్బంది కలుగకుండా రోడ్డుకు ఇరువైపుల ముళ్ల కంపను తొలగొంచి రోడ్డుకు ఇరువైపుల గ్రావెల్ (మట్టిని తోలాలి).

3.మహిళలు కు అలాగే ప్రజలకుభక్తులకు వస్రములు మార్చుకొనుటకు గదులు, మరుగుదొడ్లు త్రాగుటకు నీరుఏర్పాటు చేయాలి.

4. మహాశివరాత్రి ఉత్సవాలుఎన్నిరోజులు జరుగుతే అన్ని రోజు లు నిత్యం



అన్నదాము. త్రాగు నీరు లడ్డు ప్రసాదాలు, కచ్చితంగా ఏర్పాటు చేయాలి అని ఈ రోజు పాణ్యం మండలం లొ, ప్రజాదర్బార్ కార్యక్రమం లొ వినతిపత్రం ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ కు అందజేశాం.

5.అధికారులు నిర్లక్ష్యం గా ప్రవర్తస్తే జిల్లా కలెక్టర్, స్టేట్ దేవాదాయ శాఖ , మంత్రులు కు అధికారులకు తెలియజేస్తాం అన్నారు ఈ కార్యక్రమం లొ ఎన్ ఎస్ యు ఐ జిల్లాకార్య దర్శి బత్తిని ప్రతాప్, ఏఐఎఫ్బి జిల్లా నాయకుడు వనము వెంకటాద్రి, సందీప్ పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో యువతకు అపార అవకాశాలు.

**నూతన బడ్జెట్ తో లక్షలలో ఉద్యోగాల కల్పన.**

**-నూతన టాక్స్ పేయర్లకు, మధ్యతరగతి ప్రజలకు ఊరట.**

**ప్రతి జిల్లాకు బాలికల హాస్టల్ హర్షనీయం.-జనసేన నాయకుడు మారాసు గురు బాబు.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 01:** ఎన్డీఏ ప్రభుత్వం లో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఆదివారం ప్రవేశపెట్టిన నూతన కేంద్ర బడ్జెట్లో భారతీయ ఎకానమీ రంగానికి, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఊరటన్నిస్తుందని నంద్యాల జిల్లా జనసేన నాయకులు మారాసు గురు బాబు పేర్కొన్నారు. నూతన కేంద్ర బడ్జెట్లో యువతకు నైపుణ్య నేర్పించడానికి అనేక స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు, ఏఐ శిక్షణా కేంద్రాలు ఏర్పాటుకు నిధులు కేటాయించడం సంతోషకరమన్నారు. యువతకు నైపుణ్యాన్ని పెంచే ఇటువంటి శిక్షణ కేంద్రాల వలన ప్రపంచ మార్కెట్లో యువత అపార అవకాశాలు అందిపుచ్చుకోవచ్చును అన్నారు. యానిమేషన్ ,గేమింగ్, ఏఐ వంటి రంగాలలో ఎన్నో లక్షల ఉద్యోగాల కల్పన సాధ్యమవుతుందన్నారు. బాలికల కోసం ప్రతి జిల్లాలో ప్రత్యేక సంక్షేమ హాస్టలను ఏర్పాటు చేయడం ఎన్డీఏ ప్రభుత్వంలో మహిళ సాధికారతకు ఇచ్చే ప్రాముఖ్యత తెలుస్తుందని హర్షం వ్యక్త చేశారు.నూతనంగా టాక్స్ చెల్లించే వారికి ,మధ్యతరగతి ప్రజలకు ఎన్నో టాక్స్ రాయితీలు ఇవ్వడం ద్వారా ఎన్డీఏ ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వంగా మళ్ళీ గుర్తింపు తెచ్చుకున్నదని కొనియాడారు.

# కేంద్ర బడ్జెట్ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంది.

**..నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 01:** నంద్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో కేంద్ర బడ్జెట్ను జిల్లా అధ్యక్షులు డాక్టర్ అభిరుచి మధు సీనియర్ నాయకులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా కేంద్ర బడ్జెట్లో పొందుపరిచిన అంశాలు, రాష్ట్రం మరియు జిల్లాకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమానికి చేసిన కేటాయింపులపై సమగ్రంగా చర్చించారు.కేంద్ర బడ్జెట్ ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, ఆర్థిక వృద్ధిని లక్ష్యంగా రూపొందించబడిందని డాక్టర్ అభిరుచి మధు తెలిపారు. రైతులు, యువత, మహిళలు, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే పథకాలు బడ్జెట్లో పొందుపరచడం సానుకూలమని పేర్కొన్నారు.బడ్జెట్లోని అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరేలా క్షేత్రస్థాయిలో పార్టీ నాయకులు చురుకుగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యాలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మంత్రి ఫరూక్ తో భేటీ అయిన బిజెపి జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 02:** నంద్యాల పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ను నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్కు అభిరుచి మధు శాలువా పూలదండ వేసి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం నంద్యాల జిల్లా పరిధిలోని తాజా రాజకీయ పరిణామాలు, ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై వారు సుదీర్ఘంగా చర్చించారు.

జిల్లాలో సాగునీరు, రహదారులు, విద్య, వైద్య సదుపాయాలు, మైనార్టీ సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలను అభిరుచి మధు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.మిత్రపక్షాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు ఉపయోగపడే నిర్ణయాలు తీసుకోవాలని ఈ సమావేశంలో చర్చించారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తూరు సుబ్బరాయునికి 60 వేల వస్తువులు విరాళం..!

**-ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**



**ఆంధ్ర ప్రగతి ఎస్.కొత్తూరు /పాణ్యం ఫిబ్రవరి 02:** ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసి యున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానమునకు 60 వేలు గల వస్తువులు భక్తులు ఆదివారం విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. కోవెలకుంట్ల పట్టణము కు చెందిన వాసగిరి నిఖిలేశ్వర్ సతీమణి వాసగిరి లక్ష్మీ చందన లు దేవస్థానమునకు శానిటేషన్ నిమిత్తం హై ప్రెజర్ వాష్ మిషన్ మరియు 40 వార్ట్స్ ఆమ్ప్లిఫైర్ ( మైక్ సెట్ ) 60 వేలు విలువగల వస్తువులు సమర్పించారని వారికి ఆలయ మర్యాదలతో పూజలు నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిత్తడినేలలపై విద్యార్థులకు అవగాహన.







**ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 02:** మహానందిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు చిత్తడి నేలలపై మహానందిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం ఫారెస్ట్ రేంజర్ జడ్ ఎన్. జా ఫారెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫీల్డ్ డైరెక్టర్ విజయ్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్/ డీఎఫ్ఓ అనురాగ్ మీనా సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు .చిత్తడి నేలలు వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని ముఖ్యంగా స్పాంజి ఏ విధంగా నీటిని పీల్చుకొని నిలువ ఉంచుకుంటుందో అదేవిధంగా చిత్తడి నేలలు నీటిని విలువ ఉంచుకుంటాయని విద్యార్థులకు తెలిపారు. ఇటీవల వేసవిలో కూడా నీటి ఎద్దడి ఉండడదు ని పేర్కొన్నారు .మడ అడవులతో పాటు చిత్తడి నేలలు వరదలను, సునామీల నుండి రక్షిస్తాయన్నారు. వరదల సమయంలో వచ్చే నీటిని నిల్వ చేసుకుంటూ వరద ప్రభావాన్ని తగ్గిస్తాయన్నారు. చిత్తడి నేలలు చెరువులు, కుంటల్లోని నీటిలో ఉన్న మురికిని కూడా తమలో ఇమిర్చి కొని స్వచ్ఛమైన నీటిని బయటికి పంపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ లు హైమావతి, రామకృష్ణ, ఆశ్రమ పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం హరి తో పాటు ఉపాధ్యాయులు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జి శ్రీనివాసులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నూతనంగా సి సి కెమెరాలు ఏర్పాటు చేపించిన తాటికొండ బుగ్గరాముడు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 02:**నంద్యాల టౌన్ 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ బుడగజంగం కాలనీ నందు మరియు ఎస్ పి వై రెడ్డి స్మార్ట్ సిటీ కాలనీ నందు శాంతి భద్రతల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంత్రి ఎన్ఎండి.ఫరూక్ ఆదేశాల మేరకు వారి కుమారులు ఫిరోజ్,ఫయాజ్ ఆదేశాల మేరకు తాలూకా సి ఐ ఈశ్వరయ్య పర్యవేక్షణలో వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు తన సొంత నిధులతో దాదాపుగా నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ కాలనీ వాసులు మధుసుధన్ రెడ్డి,నారాయణ రెడ్డి, లింగమయ్య తదితరలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో ఉద్యోగుల బకాయిలకు స్పష్టత ఇవ్వాలి.

**..మంత్రి ఫరూక్‌ను కలిసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 02:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న వేల కోట్ల రూపాయల బకాయిలు, వేతన సవరణ, నాలుగు విడతల డి.ఏలు, సరెండర్ లీవులు తదితర ఆర్థిక ప్రయోజనాలపై 202627 రాష్ట్ర బడ్జెట్‌లో స్పష్టమైన కేటాయింపులు చూపాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మంత్రి యన్.యం.డి. ఫరూక్‌ను సంఘ ప్రతినిధులు సోమవారం కలిశారు. ఇప్పటికే మంజూరైన బకాయిల చెల్లింపులపై ప్రభుత్వం స్పష్టమైన విధాన ప్రకటన చేయాలని, లేదా ప్రత్యామ్నాయ పరిష్కార మార్గాన్ని బడ్జెట్ ద్వారా వెల్లడించాలని కోరారు. అలాగే సిట్టింగ్ లేదా విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో పీఆర్సీ కమిషన్ ఏర్పాటు, మధ్యంతర భృతి మంజూరు, సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) పునరుద్ధరణ అంశాలపై ఎన్నికల హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి, అవసరమైతే శాసనసభలో ప్రస్తావిస్తామని మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర, జిల్లా, మహిళా విభాగం, పెన్షనర్ల విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతులుకూలీలతో కిసాన్ మోర్చా నేతల భేటీ.

**..కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుమారస్వామి. -.నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 02:** కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుమారస్వామి నంద్యాల జిల్లా పర్యటనను మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహానికి మాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం ద్వారా ప్రారంభించారు. అనంతరం ఏకశిలా అభయాంజనేయ స్వామిని దర్శించుకుని జిల్లా ప్రజల సంక్షేమం, రైతాంగ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తదుపరి బనకచర్ల ప్రాజెక్టును సందర్శించిన ఆయన, సాగునీటి పరిస్థితిని పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు. సాగునీటి కొరత, పంటల నష్టం, పెట్టుబడి భారంపై రైతులు వ్యక్తం చేసిన సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి కిసాన్ మోర్చా నిరంతరం పోరాటం చేస్తుందని భరోసా ఇచ్చారు.

అనంతరం ఉపాధి హామీ కూలీలతో సమావేశం నిర్వహించి, పనిదినాల కొరత, వేతనాల ఆలస్యం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. కూలీల హక్కుల పరిరక్షణకు బీజేపీ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు కీలకంగా పాల్గొని, రైతులు, కూలీల సమస్యలను రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు పూర్తి సహకారం అందించారు. జిల్లా అభివృద్ధి, రైతాంగ సంక్షేమమే లక్ష్యంగా బీజేపీ పని చేస్తోందని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కుమార స్వామి జిల్లా పర్యటన విజయ వంతం..!

**-రాయలసీమ జీవనాడి బానక చర్ల ప్రాజెక్ట్ ల పరిశీలన. -పార్నపల్లె గ్రామ విబిజి రామ్ జి ఉపాధి హామీ శ్రామికులతో ముఖాముఖి కార్యక్రమం.**

**-జిల్లా కార్యవర్గ సమావేశంలో బిజెపి గ్రామ స్థాయి బలోపేతం చెయ్యాలని దిశా నిర్దేశం. -..నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాలజిల్లా ఫిబ్రవరి 02:**
బిజెపి, కిసాన్ మోర్చా నంద్యాల జిల్లా అధ్యక్షుడు బిజ్జం సుబ్బారెడ్డి అధ్యక్షతన, బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు సమన్వయ సహకారంతో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురు పాటి కుమార స్వామి నంద్యాల జిల్లా పర్యటన లో భాగంగా బానకచర్ల ప్రాజెక్ట్ సందర్శన, పార్నపల్లె గ్రామంలో విబిజి రాంజీ గ్రామీణ ఉపాధి, జీవనోపాధి శ్రామికులతో ముఖాముఖి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు చిగురు పాటి కుమార స్వామి శ్రీశైలం ప్రాజెక్ట్ నీటిని తెలుగు గంగా, ఎస్సార్ బీసీ, గాలేరు నగరి కేసి కెనాల్ ఎస్కేప్ ఛానెల్ కాలువలు ద్వారా ఎన్ని క్యూసెక్కులు సాగు నీరు రాయలసీమ కు అందుతుందని, రాయలసీమ ప్రాంతంలో సంపూర్ణ నీటిని వినియోగించు కొంటున్నారా లేక ఇంకా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా అని జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు, బిజ్జం సుబ్బారెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. రాయలసీమ సాగునీటి శాశ్వత పరిష్కారానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్తానని, అక్కడే ఉన్న ఎస్సార్ బీసీ పాత కెనాల్ పూడ్చివేత పైన ఆరా తీశారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన రైతులు ప్రక్కనే ఉన్న శ్రీశైలం డ్యామ్ బ్యాక్ వాటర్ తమ పొలాలకు అందటం లేదని, కానీ ఎక్కడో ఉన్న నెల్లూరు, చిత్తూరు, మద్రాస్ పట్టణాలకు తరలించుకొని పోతున్నారని కళ్ళ ముందే కరువు ప్రస్తుత పాలకులకు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మా సమస్యను మీరైనా పరిష్కారించి, బీడుగా మారుతున్న పొలాలకు సాగు నీటిని అందించాలని రైతులు కోరారు. తదనంతరం పార్నపల్లె గ్రామంలో జరిగిన వీబిజి రామ్ జి కార్యక్రమంలో ఉపాధి, జీవనోపాధి శ్రామికులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని వీబిజి రాంజీ పథకం పైన ప్రజలలో ఉన్న ఆ పోహాలు సందేహాలు నివృత్తి చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉన్న లోపాలను సరిచేసి ఉపాధి శ్రామికులకు అనేక ప్రయోజనములు చేకూర్చారు అని తెలిపారు. అనేక సంక్షేమ పథకాలు అందించి గ్రామీణ ప్రజలకు మెరుగైన జీవ నోపాధి అందించాలని సంకల్పంతో పని చేస్తున్నారని తెలిపారు. తదనంతరం జయంత ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన నంద్యాల జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సమావేశంలో పాల్గొని రాష్ట్రంలో బిజెపి పార్టీ ఒంటరిగా పోటీ చేసి అధికారం లోకి రావాలంటే గ్రామ స్థాయి నుండి కమిటీల నిర్మాణం, మండల కమిటీ నిర్మాణం బలంగా ఏర్పాటు చెయ్యడం తో పాటు గ్రామాలలో సమస్యలు పట్ల అవగాహన కలిగి ప్రజలు అవసరాలు గుర్తించి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేసి, పార్టీ బలోపేతం చెయ్యాలని అన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికలలో విజయం సాధించే దిశగా ప్రతి నాయకుడు, కార్యకర్తలు కృషి చెయ్యాలని సూచించారు.రాష్ట్రంలో కిసాన్ మోర్చా జిల్లా కమిటీని ముందంజలో వేశారని అభినందనలు తెలియ జేశారు. జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు, కిసాన్ మోర్చా అధ్యక్షుడు బిజ్జం సుబ్బారెడ్డి రాష్ట్ర అధ్యక్షుడు చిగురు పాటి కుమార స్వామికి పర్యటన సందర్భంగా అభినందనలు తెలిపారు. జోనల్ ఇన్‌చార్జ్ తిమ్మారెడ్డి, జిల్లా కార్యదర్శి చింతా శరత్ కుమార్ రెడ్డి, నాగరాజు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను మెరుగైన రీతిలో పరిష్కరించాలి.

**పిజిఆర్ఎస్ కు 114 దరఖాస్తులు.**

**జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి, 02:**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సంతృప్తి స్థాయిలో వేగవంతంగా, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శేషన్న, జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ మాట్లాడుతూ...ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా సంతృప్త స్థాయిలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును జవాబుదారీతనంతో, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీలతో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి ఆర్జీలు క్లియర్ చేయాలన్నారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా నిర్దిష్ట కాల పరిమితిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.బేతంచర్ల మండలం, బేతంచర్ల గ్రామానికి చెందిన పి.లక్ష్మన్న తన రేషన్ కార్డులో తన భార్య, కుమారుని నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓకు దరఖాస్తు సమర్పించారు.

నంద్యాల మండలం, మిట్నాల గ్రామానికి చెందిన ఎస్. నాగమహేశ్వర రెడ్డి లేఔట్ రస్తా కోసం ఇచ్చిన స్థలంలో కొందరు ఇల్లు కట్టుకున్నారని, అందుకు తగిన చర్యలు తీసుకొని రస్తా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓకు అర్జీ సమర్పించారు.

డోన్ మండలం, జగదుర్తి గ్రామానికి చెందిన పి. అన్నదాత సుఖీభవ నగదు జమ కాలేదని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిఆర్ఓకు దరఖాస్తు సమర్పించారు.ఇంకా ఈ కార్యక్రమంలో 114 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా రెవెన్యూ అధికారికి అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# వైసీపీ నేతల ఇళ్లపై దాడులు చేసిన టిడిపి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 02:**
మాజీ మంత్రి అంబటి రాంబాబు,వైసిపి నేతల ఇళ్లపై దాడులు చేసిన టీడీపీ గుండాలపై కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మెన్ మాబున్నిసా,ఎమ్మెల్సీ ఇషాక్ భాష డిమాండ్ చేశారు.తిరుమల లడ్డూ పై దుష్ప్రచారం చేసిన సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతే తప్పు అని సీబీఐ, సిట్ సాక్షిగా బహిర్గతం కావడం కావడంతో రాష్ట్ర ప్రజలకు అసత్యం చెప్పామన్న విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికి మాజీ మంత్రి అంబటి రాంబాబును రెచ్చగొట్టి కర్రలతో, రాళ్లతో, గుడ్డతో ఇంటిపై దాడులు చేసి అలాగే వైసీపీ నేతల ఇళ్లను తగులబెట్టి వారి కార్లను కాల్చివేసి భీతావహ వాతావరణాన్ని తెలుగుదేశం కార్యకర్తలు సృష్టించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, దాడులను ఖండిస్తున్నామని నంద్యాల ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డా. శశికళారెడ్డి, వైసీపీ ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, జిల్లా మేధావుల విభాగం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, వైసీపీ మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టీ వై శివయ్య, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి అనీల్ అమృతరాజ్, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కారురవికుమార్, వైసీపీ జిల్లా కార్యదర్శులు దేవనగర్ బాష, శివనాగిరెడ్డి, నంద్యాల నియోజకవర్గ అధ్యక్షుడు రామచంద్రుడు, నంద్యాల అసెంబ్లీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మనోజ్ కుమార్, కౌన్సిలర్లు సాదిక్ బాష, కలాం బాష, ఆరిఫ్ నాయక్, నంద్యాల వైసీపీ విభాగం సభ్యురాలు హుసేనమ్మ, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ మేరకు వైసీపీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి నిర్దేశం మేరకు నంద్యాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై దాడిచేసిన తెలుగు దేశం గుండాలపై అలాగే భూమన కరుణాకర్ రెడ్డి ఇంటిపై జోగిరమేష్ ఇంటిపై దాడిచేసి తగులబెట్టిన భీతావహానికి కారకులైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఫిర్యాధు చేయడం జరిగింది. అనంతరం వైసీపీ నేతలు మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో తెలుగు దేశం గూండాల విధ్యంస కాండ కొనసాగుతున్నదని, ఇటీవల గుంటూరులో మాజీ మంత్రి అంబటి రాంబాబు, వైసీపీ నేతల ఇళ్ల పై తెలుగుదేశం గూండాలు కర్రలు, రాళ్లతో దాడులు చేసి ధ్వసం చేసిన ఘనటలో పాల్గొన్న ప్రతి ఒక్కరిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తిరుమల లడ్డుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన దుష్ప్రచారంపై సీబీఐ, సిట్ ధర్యాప్తు సంస్థలు శ్రీవారి లడ్డూలో ఎటువంటి జంతువుల కొవ్వులు కలపలేదని క్లీన్ చీట్ ఇవ్వడంతో ఎక్కడ తాము చేసిన తప్పిదం ప్రజల్లోకి వెళ్లి పోతుందోనని డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ దాడులు చేయడం దారుణమైన చర్యలని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కూటమి నేతలు రాష్ట్ర ప్రజలకు లడ్డూ వివాధంలో తాము తప్పు చేశామని క్షమాపణ కోరాల్సి ఉండగా మాజీ మంత్రి అంటి రాంబాబును తెలుగుదేశం వారు నోటికి వచ్చిన విధంగా దుర్భాషలాడటం సభ్యసమాజం తలదించుకునేలా ఉందన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు భీతావహాన్ని సృష్టిస్తూ దాడులకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అసత్యపు ప్రచారంలో భాగంగా గుంటూరులో ప్లెక్సీలు వేసిన తెలుగుదేశం వారు ఆ ప్లెక్సీలను తీయాలని కోరిన మాజీ మంత్రి అంబటి రాంబాబుపై కర్రలతో, రాళ్లతో దాడికి పాల్పడేందుకు సిద్ధంగా ఉండి అక్కడ నుండి ఇంటిపై దాడికి పాల్పడ్డారని ఇది కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో చేస్తున్న దుష్టపాలన అని విమర్శించారు. దాడులకు పాల్పడిన తెలుగుదేశం గూండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ స్వయంగాపరిశీలన.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల/శ్రీశైలం, ఫిబ్రవరి 02:**
మహా పుణ్యక్షేత్రమైన శ్రీశైలం నందు నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని, దేశం నలుమూలల నుంచి తరలివచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, అధికారులను ఆదేశించారు. సోమవారం శ్రీశైలం క్షేత్రంలో ముఖ్యమైన ప్రాంతాలైన పాతాళగంగ, రోప్‌వే, పార్కింగ్ ప్రదేశాలు, కోనేరు, స్నాన ఘట్టాలు, ఆలయ పరిసర ప్రాంతాలు తదితర ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. భక్తుల రాకపోకలు సజావుగా సాగేలా తీసుకోవాల్సిన చర్యలు, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర సేవల అందుబాటు వంటి అంశాలపై సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఉత్సవాల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాంతిభద్రతలను కట్టుదిట్టంగా నిర్వహించాలని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా భక్తుల భద్రతే ప్రథమ లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, ప్రతి చిన్న అంశంపై కూడా అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ మరియు ఎస్పీ పేర్కొన్నారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా, సురక్షితంగా, విజయవంతంగా నిర్వహించే దిశగా జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## ముగిసిన బాలల సంరక్షణ కేంద్రాల సమగ్ర తనిఖీ




**ఆంధ్ర ప్రగతి కర్నూలు, ఫిబ్రవరి 02:**
జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాల్లో పిల్లల భద్రత, సంక్షేమం, వసతుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని కర్నూలు జిల్లా స్థాయి ఇన్స్పెక్షన్ కమిటీ (డీఎల్ఐసీ) స్పష్టం చేసింది. జిల్లా జాయింట్ కలెక్టర్, డీఎల్ఐసీ చైర్మన్ నూరుల్ ఖమర్ ఆదేశాల మేరకు జనవరి 28న ప్రారంభమైన బాలల సంరక్షణ కేంద్రాల సమగ్ర తనిఖీ కార్యక్రమం సోమవారం ముగిసింది. నాలుగు రోజుల పాటు కొనసాగిన ఈ తనిఖీల్లో జిల్లాలోని మొత్తం ఆరు బాలల సంరక్షణ కేంద్రాలను కమిటీ సభ్యులు పరిశీలించారు.తనిఖీల్లో భాగంగా కర్నూలు నగరంలోని సి. క్యాంప్ ప్రాంతంలో ఉన్న శిశు గృహం (ప్రత్యేక దత్తత సంస్థ), పెద్దపాడు ప్రభుత్వ బాలికల గృహం, కర్నూలులోని ప్రభుత్వ బాలుర పరిశీలనా గృహం, గార్గేయపురంలోని ఇన్ఫెంట్ జీసస్ హోమ్ ఫర్ గర్ల్స్, ఇన్ఫెంట్ జీసస్ హోమ్ ఫర్ బాయ్స్, పత్తికొండ ప్రభుత్వ బాలికల గృహాన్ని కమిటీ సందర్శించింది. ఈ సందర్భంగా పిల్లలకు అందిస్తున్న ఆహారం నాణ్యత, నివాస వసతులు, పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణ, భద్రతా చర్యలు, సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వహణను సవివరంగా పరిశీలించారు.కొన్ని కేంద్రాల్లో శుభ్రత, రికార్డుల నిర్వహణలో లోపాలు గుర్తించామని, వాటిని తక్షణమే సరిదిద్దాలని నిర్వాహకులకు ఆదేశించినట్లు కమిటీ తెలిపింది. జువెనైల్ జస్టిస్ చట్టం (JJ Act) ప్రకారం ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించింది. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.డీఎల్ఐసీ కన్వీనర్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ టి. శారద మాట్లాడుతూ, తనిఖీలపై సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కె. మధు సుధాకర్, రాయపాటి శ్రీనివాస్, డాక్టర్ మంజుష, ఎ. సునీతకె. చంద్రశేఖర్, విజయ రాజు, ప్రాజెక్ట్ ఆఫీసర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన క్రీడ రెజ్లింగ్.

**-రెజ్లింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిస్తే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.**

**-విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యం సాధించాలి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 02:**
అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన క్రీడ రెజ్లింగ్,రెజ్లింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిస్తే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని నంద్యాల జిల్లా స్థాయి రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు సూర్యదేవర సుధాకర్ పేర్కొన్నారు.నంద్యాల క్రాంతి నగర్ శ్రీ శాంతినికేతన్ సి. బి. ఎస్. ఈ. విద్యా సంస్థలకు చెందిన క్రీడా మైదానం లో జిల్లాస్థాయి యూ–15, యూ–17, యూ–20 రెజ్లింగ్ పోటీలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నంద్యాల జిల్లాస్థాయి రెజ్లింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సూర్యదేవర సుధాకర్ , జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ సెక్రటరీ రాబర్ట్ పాల్గొన్నారు. ఈ పోటీలకు జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 60 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సూర్యదేవర సుధాకర్ మాట్లాడుతూ రెజ్లింగ్ పోటీలు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందినవని, వీటిలో నైపుణ్యం కనబరిచి విజేతలైన విద్యార్థులకు స్పోర్ట్స్ కోటానందు అటు విద్యలోనూ ,ఇటు ఉద్యోగ రంగంలోనూ భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉంటాయన్నారు. కాబట్టి ఈ పోటీలలో పాల్గొనేటువంటి విద్యార్థులు చక్కగా రాణించి అటు నంద్యాల జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ కు , నంద్యాల ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ పోటీల్లో విజేతలు అయిన విద్యార్థులు ఈనెల 6,7,8 తేదీలలో



చిత్తూరు జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలియజేశారు.

# మహాశివరాత్రి పర్వదిన వేడుకలను విజయవంతం చేయాలి.

**ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్‌కు శ్రీకారం.**

**భక్తులకు సౌకర్యవంతమైన, సంతృప్తికరమైన దర్శనం కల్పించాలి.**

**అధికారులను ఆదేశించిన మంత్రుల బృందం.**






**ఆంధ్ర ప్రగతి శ్రీశైలం / నంద్యాల, ఫిబ్రవరి 02 :**
శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను భక్తుల మనోభావాలకు అనుగుణంగా, భక్తి పారవశ్యంతో సజావుగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేపట్టాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. శ్రీశైలంలోని సదాశివయ్య భవన్‌లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, హోం శాఖ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత, రోడ్లు & భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఎక్స్–ఆఫిషియో ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్ లాల్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి కలిసి సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, శ్రీశైలం, ఆత్మకూరు డీఎఫ్‌వోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ట్రస్ట్ బోర్డు సభ్యులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ, మహాశివరాత్రి పర్వదిన వేడుకల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వహణ, దర్శన ఏర్పాట్లు, వసతి, భద్రత, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. గత సంవత్సరం ఎదురైన లోపాలను సవరించడంతో పాటు, సంభవించే సమస్యలను ముందుగానే అంచనా వేసి పరిష్కార మార్గాలు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ఎస్ఓపీని ఆధారంగా చేసుకొని అన్ని ఉత్సవాలు, ధార్మిక కార్యక్రమాల్లో సామాన్య భక్తులకు పెద్దపీట వేయాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్‌కు శ్రీకారం చుట్టేందుకు ప్రభుత్వం అన్ని ఆలయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. భక్తులకు సజావుగా, సంతృప్తికరంగా దైవ దర్శనం కల్పించినప్పుడే ప్రభుత్వ చర్యలు విజయవంతమైనట్లవుతాయని స్పష్టం చేశారు. వీఐపీ, వీవీఐపీ దర్శనాలకు ప్రత్యేక స్లాట్లు కేటాయించి, నిర్ణయించిన సమయంలోనే దర్శనం జరిగేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అటవీ సంరక్షణ పరిధిలో ఉన్న ఆలయ ప్రాంతంలో విస్తరణ సాధ్యం కాకపోయినా, భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అడవి మార్గంలో 48 కిలోమీటర్లు నడక దారిలో వచ్చే శివ భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా అటవీ శాఖ అధికారులు పూర్తి సహకారం అందించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి సమస్యలను అధిగమించాలని మంత్రి ఆదేశించారు. గత ఏడాది తరహాలోనే ఈ సంవత్సరం కూడా భక్తులకు ఉచిత లడ్డూ ప్రసాదం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 14, 15 తేదీలలో రెండు రోజుల పాటు టోల్ గేట్ల వద్ద వాహనాలకు ఉచిత అనుమతి ఇవ్వాలని సూచించారు. రాత్రి వేళల్లో ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించాలని ఆదేశించారు. సాక్షి గణపతి వద్ద రహదారి విస్తరణకు అవసరమైన స్థలాన్ని అటవీ శాఖ అందించినందున, సంబంధిత అధికారులు తక్షణమే రహదారి పనులు చేపట్టాలని సూచించారు. శ్రీశైలానికి వచ్చి వెళ్లే ప్రతి భక్తుడు సంతృప్తికరంగా దర్శనం చేసుకున్నామన్న భావనతో తిరిగి వెళ్లేలా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.




హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలానికి భారీగా తరలివచ్చే భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర సేవల నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించే వారికి ముందుగా రిజిస్ట్రేషన్ చేయించి, తగిన స్థలాలను కేటాయించాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. ఉత్సవాల సమయంలో సున్నా ఘటనల జరిగేలా అప్రమత్తంగా వ్యవహరించాలని పోలీసు అధికారులకు మంత్రి ఆదేశించారు. రోడ్లు & భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలానికి తరలివచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని మౌలిక వసతులను సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఆత్మకూరు నుంచి దోర్నాల వరకు ఉన్న ప్రధాన రహదారుల మరమ్మతులు, విస్తరణ, గుంతల పూడిక, రహదారి భద్రతా చర్యలతో కూడిన పనులను ఈ నెల 8వ తేదీలోగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఉత్సవాల సమయంలో వాహనాల రద్దీ అధికంగా ఉండే నేపథ్యంలో రహదారులు సక్రమంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికతో పనులు చేపట్టాలని సూచించారు. భక్తుల సౌకర్యమే లక్ష్యంగా అధికారులు సమిష్టిగా పనిచేసి, ఏ చిన్న లోపం కూడా తలెత్తకుండా సమన్వయంతో వ్యవహరించాలని తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా, ఘనంగా, విజయవంతంగా జరిగేలా ప్రతి



శాఖ బాధ్యతతో పని చేయాలని మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి అన్నారు.
ఎక్స్–ఆఫిషియో ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్ లాల్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ లు మాట్లాడుతూ ఈ సారి గతం కంటే 30 శాతం అధిక మంది భక్తులు వస్తున్న నేపథ్యంలో అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.
జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ఫిబ్రవరి 8 నుంచి మార్చి 18 వరకు నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఖచ్చితమైన ప్రణాళికలతో విధులు నిర్వహించేలా గత సమావేశంలో అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. దేవస్థానం సిబ్బంది, పోలీస్, జిల్లా అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యవంతమైన, సంతృప్తికరమైన దర్శనం కల్పించేలా అన్ని ఏర్పాట్లు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, శ్రీశైలంలో భక్తుల కోసం చేపట్టిన ఏర్పాట్లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాధికారులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.